జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు : 14






2 లో..

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



## రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

రౌడీ షీటర్స్ ల కదలికల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

2 లో..

## నేడు, రేపు హుజూర్‌నగర్‌లో జాబ్ మేళా

-జాబ్ మేళాకు 36,000 మంది రిజిస్ట్రేషన్

-విశేష స్పందన దృశ్య రెండు రోజులు జాబ్ మేళా

-రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

7 లో..



మెగా జాబ్ మేళాకు వస్తున్న విశేష స్పందన దృష్ట్యా రెండు రోజులు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు

## ప్రజా జ్యోతి కథనాన్ని స్పందించిన ఈ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్

**కొండ మల్లేపల్లి, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండలం ఎస్సి కాలనీ కి చెందిన అందుగుల తేజశ్రీ, అందుగుల ప్రవల్లిక లు ఎంబిబిఎస్ లో ర్యాంకులు సాధించి ఆర్థిక ఇబ్బందులతో పై చదువులకు ఆటంకం ఏర్పడింది. ఇట్టి విషయం ప్రజాజ్యోతి శీర్షికలో ప్రచురితమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సూచన మేరకు డైరెక్టర్ అశోక్,చేతులమీదుగా ఒక్కొక్కరికి 50,000 యాభై వేల రూపాయల చొప్పున మొత్తం లక్షా రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. మునుముందు వారి ఎంబిబిఎస్ చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,( గామస్తులు,అభిమానులు, తదితరులు ,పాల్గొన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజా జ్యోతిలో ప్రచురిం పజేసిన ప్రజా జ్యోతి రిపోర్టర్ కి తేజశ్రీ ప్రవల్లిక కుటుంబాలు ధన్యవాదములు తెలియజేశారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా,అక్టోబర్24(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మారేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే...మిగతా 2లో



## విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**వలిగొండ అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ..మిగతా 2లో



# రౌడీ షిటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### రౌడీ షీటర్స్ ల కదలికల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్




నల్గొండ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)

జిల్లాలో రౌడీ షిటర్స్ ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పి హెచ్చరించారు. జిల్లా పరిదిలో వివిధ కేసులలో ఉన్న దాదాపు 40 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలు ఆర్థిక, భూసెటిల్మెంట్లు లాంటివి చేస్తూ సామాన్య ప్రజలపై దౌర్జన్యాలు,బెదిరింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తప్పుచేస్తే ఎంతటి వారైన చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఇప్పటికే పలువురికి శిక్షలు విధించడం జరిగిందని గుర్తు చేశారు.జిల్లాలో ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైన అసాంఘిక నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహాదపడుతూ ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా రక్షణకు జిల్లా పోలీసు ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూటౌన్ సిఐ రాఘవ రావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఐ హరిబాబు, టూటౌన్ ఎస్సై సైదులు, రూరల్ ఎస్సై సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎకరానికి 30 వేలు పంట నష్టం ఇవ్వాలి

### అకాల వర్షంతో నేలవాలిన పంటలను పరిశీలించిన జూలకంటి



మిర్యాలగూడ, అక్టోబర్ 24,( ప్రజాజ్యోతి ):

ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగాపెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తందెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నా యన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రతి రోజు ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తున్నారా అని ప్రధానోపాడ్యాయున్ని అడిగి తెలుసుకున్నారు.10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, గత సంవత్సరం ఉత్తీర్ణత ఎంత శాతం, విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పక పాఠశాలకు రావాలని, ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.10 తరగతిలో 10 కి 10 మార్కులు సాధిస్తే బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గత సంవత్సరం లాగా సైకిళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు.మధ్యాహ్న భోజనం మంచిగా సరఫరా చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



విక్రయించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, డబ్బులు వెంటనే పడేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్వాహకులు రైతులకు సహకరించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వ తరపున కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం తడవకుండా భద్రపరచుకునేందుకు టార్పెన్లు అందిస్తున్నట్ల తెలిపారు.అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన అనుముల భార్గవి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తాహసిల్దార్ రఘు,ఏవో వెంకన్న కుందూరు రాజేందర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి,డైరెక్టర్ నల్లబోతు వెంకయ్య,డిసివో పత్య నాయక్,సీఈవో రావుల సత్యం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,నకిరేకంటి సైదులు మాదిగ, రంజిత్,మురళి,వినయ్,లక్ష్మయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.


## నీట్ లో ఎంబిబిస్ సీట్లు సాధించిన భువనగిరి విద్యార్థులు

### నిరుపేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలి

### శుభాకాంక్షలు తెలిపిన ఎంపి చామలకిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి,అక్టోబర్ 24

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని ఉమ్మడి పహాడినగర్ 30,31 వార్డ్ లకు చెందిన,ఎండీ జహీర్,కుమారుడు ఎండీ జమీరుద్దీన్,మరియు,ఎండీ రుక్నొద్దీన్ కుమారుడు,ఎండీ రఫీఉద్దీన్ లు నీట్ లో మంచి మార్కులు,సాధించి ఎంబి బి ఎస్ లో ఉచిత సీట్ పొందిన సందర్భంగా వారిని భువనగిరి పార్లమెంట్,సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి షాలువాతో సన్మానించి పుస్తకాలు బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు డాక్టర్ లు కావడానికి ప్రధానం గా ఉపాధ్యాయులు వారి తల్లి దండ్రులు కారణమని అన్నారు.కష్టపడి చదివితే సాధించలేనిది ఏది లేదని అన్నారు.తన వంతు పూర్తి సహకారం అందిస్తానని అలాగే నిరుపేద రోగులకు మానవతా దృక్పథం తో ఉచితంగా వైద్య సేవలు అందించాలని వారిని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఎండీ అతహర్,డాక్టర్ ఎండీ సైఫ్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి .



**నేరేడుచర్ల అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25, 26 తేదీన హుజూర్ నగర్ పట్టణం పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న భారీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళా తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్ఛేంజ్ సహకారంతో సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ , తెలంగాణ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 250 వివిధ రంగాల ప్రయివేటు రంగ కంపెనీలు10వ తరగతి పైగా చదివిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో ప్రైవేట్ సెక్టార్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు అందించనున్నాయి అని,ఈ మేళాలో రాష్ట్రంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు, ఫార్మా సంస్థలు, ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్,మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు,ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అభ్యర్థులు శనివారం ఉదయం హుజూర్నగర్ కు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఐదు రెజ్యూమ్‌లు తీసుకెళ్లాలని సూచించారు.ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు కంపెనీలలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే అవకాశం ఇవ్వబడుతుందని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుద్యోగులు ఆన్లైన్, స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదు సెట్ల రెజ్యూమ్, విద్యార్హత జీరాక్స్ పత్రాలతో జాబ్ మేళాలో డైరెక్ట్ గా పాల్గొనవచ్చు అని తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉచిత బస్, ఉదయం టిఫిన్, మధ్యహ్నాం భోజనం,సాయంత్రం స్నాక్స్ లు అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగి సద్వినియోగం చేసుకొని ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి:

## చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

**నడిగూడెం, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:**




హుజూర్ నగర్ పట్టణంలో నేడు, రేపు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం పత్రికా ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి,18-40 సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.అలాగే తమ వెంట ఐదు సెట్లు రెజ్యూమ్ లు తీసుకెళ్లాలని సూచించారు.ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో జిల్లాను హుజూర్ నగర్, కోదాడ ను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

# మహా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

## బొజ్జగూడెం తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధారావత్ సైదులు

**అనంతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

ఇరిగేషన్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్,ఆహార,సివిల్స్ సప్లై శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఈనెల 25,26 హుజూర్ నగర్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మహా జాబ్ మేళాను మండల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని బొజ్జగూడెం తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధారావత్ సైదులు ఓ ప్రకటన ద్వారా కోరారు.చదువు పూర్తి చేసి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా మహా జాబ్ మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆయన అభినందించారు. ఉద్యోగాల కోసం హైదరాబాదు వెళ్లకుండానే నిరుద్యోగులకు వరంగా హుజూర్ నగర్ లో నిర్వహించే మహా మెగా జాబ్ మేళలో టెన్త్ పాస్, ఇంటర్,ఐటిఐ, డిప్లమా, డిగ్రీ,ఎంబీఏ, బీటెక్, పీజీ,ఫార్మసీ చదువుకున్న వారు



వినియోగించుకోలాన్నారు. హుజూర్ నగర్ పట్నంలో రిజిస్టర్ కార్యాలయం వెనుక పెరల్స్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం ఉదయం 8 గంటల నుండి ఆదివారం వరకు రెండు రోజులు పాటు కొనసాగుతుందని అన్నారు.

# అయ్యప్ప కోవెలలో అన్న ప్రసాద వితరణ



**అనంతగిరి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పద్దెనిమిదవ (18) రోజు శుక్రవారం సుమారుగా 520 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. దాతలుగా అనంతగిరి వాస్తవ్యులు సంగబోయిన అంతయ్య స్వామి, శ్రీదేవి దంపతుల కుమార్తె స్వాతి పుట్టినరోజు సందర్బంగా దాతలుగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి,పి. వీరయ్య, యరసాని కుమార్,యరసాని రవి,పాలిక నరసింహారావు, పి నరసింహారావు, గాదం శ్రీను తోకల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నార్కట్ పల్లి, అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి ):**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం అన్నారు. మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామం వరలక్ష్మి కాటన్ మిల్లులో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వినోద మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞా పురం సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి వరలక్ష్మి, వడ్డే భూపాల్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా ముసుకు శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**అనంతగిరి ,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామాల వారీగా నాయకులు శ్రీనివాస్ రెడ్డినీ శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు.కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు.ఈ



సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఖమండల పార్టీ అధ్యక్షుడిగా ముసుకు శ్రీనివాసరెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.మృదు స్వభావిగా,ఆప్యాయంగా పలకరిస్తూ కలివిడిగా అందరి అన్నా గా అభిమానుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారనీ అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల ప్రియ మిత్రుడిగా పార్టీ అభ్యున్నతికి విశిష్ట సేవలందించారని తెలిపారు. భవిష్యత్ లో ఎన్నో పుట్టిన రోజులు జరుపుకుంటూ జనం మెచ్చిన నాయకుడిగా భవిష్యత్ లో ఉన్నత పదవులను అలంకరించాలని వారు కాంక్షించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నార్కట్ పల్లి, అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి )**



: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం అన్నారు. మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామం వరలక్ష్మి కాటన్ మిల్లులో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వినోద మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐత రాజు యాదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞా పురం సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి వరలక్ష్మి, వద్దే భూపాల్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్టీ వెల్ఫేర్ ఆఫీస్ లో అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

## ఎస్ ఎఫ్ ఐ నాయకుల డిమాండ్

**మిర్యాలగూడ, అక్టోబర్ 24,( ప్రజాజ్యోతి ):**

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అక్రమ డిప్యూటేషన్ రద్దుచేసి విచారణ జరపాలంటూ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగన్,సైదా నాయక్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ బదిలీ నిబంధనలకు విరుద్ధంగా ఇతర జిల్లా కు బదిలీ చేసినట్లుగా చూపిస్తూన్న సీనియర్ అసిస్టెంట్ అతిక్ ను డిప్యూటేషన్ పై తిరిగి జిల్లా కార్యాలయాన్ని కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినీతి ఆరోపణలపై చర్యల్లో భాగంగా బదిలీ చేసిన వ్యక్తిని తిరిగి ఎలా తీసుకొస్తారంటూ ప్రశ్నించారు. అసలు సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ జిల్లాకు శాంక్షన్ లేదని అయినప్పటికీ అక్రమ పద్ధతిలో పోస్టులో చేరి జీరో వన్ జీరోఅయినప్పటికీ అక్రమ పద్ధతిలో పోస్టులో చేరి 010 పద్దు కింద 2018 నుండి రెగ్యులర్ వేతనము పొందుతూ



ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించారన్నారు. ఈ అవినీతిలో పాలుపంచుకున్న అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, వెంకటేశ్వర్లు,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన మించిన సహాయం మరొకటి లేదు.... పట్టణ సిఐ శివశంకర్

**కోదాడ టౌన్,అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి):**

రక్తదానానికి మించిన సహాయం మరొకటి లేదని కోదాడ సీఐ శివశంకర్ అన్నారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు భాగంగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మనం చేసిన రక్తదానం మరొకరి ప్రాణాలను నిలబెడుతుందన్నారు. రక్తదానం ఆరోగ్యమని,




రక్తదానంపై అపోహలు వద్దన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దశరథనాయక్, డాక్టర్లు లక్ష్మణ్, అభిరామ్, సుష్మ, పట్టణ ఎస్సై సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది,రక్త దాతలు ఉన్నారు.

# పి ఎ సి ఎస్ ఆధ్వర్యం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**నాగారం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో పి ఏ సి ఎస్ ఆధ్వర్యం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ను శుక్రవారం పి ఏ సి ఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి ప్రారంభించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ రామస్వామి డైరెక్టర్ బెల్లి యాదగిరి ఇంచార్జ్ మహేందర్ తుకాని సోమేశ్వర్ రెడ్డి మోదాల నరసయ్య మోదాల లింగయ్య నర్సింగ శేఖర్ గైగుల్ల మల్లయ్య జంపన్న బయన్నయ్య రామలింగం జాని ఉమేష్ వీరయ్య గురుమూర్తి నాగరాజు శివ తదితరులు పాల్గొన్నారు.



# కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**మునగాల అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి):%-**

మునగాల మండలం నరసింహా పురం గ్రామంలోనీ స్వయంభు శ్రీ కోదండ రామ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించే కళ్యాణ మహోత్సవం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండు మధుసూదన్ రావు , కమిటీ సభ్యులు పుల్లూరి వెంకటనారాయణ , గుండు లక్ష్మి నారాయణ, బొమ్మ పెద్ద వెంకన్న, కుక్క డపు శ్రీను, కొమ్ము వెంకన్న,కారంగుల శ్రీను, అల్లి చిన రామయ్య, వీరబోయిన వెంకన్న, రంగా, చిన్న, చెరుపల్లి సత్యం, భారీ రామయ్య ,షేక్ అజ్జి, సోడా రామయ్య, భారీ లక్షమయ్య , పిచ్చయ్య, బాలిన అంజయ్య , లింగయ్య , భారీ బొబ్బయ్య, ధర్మకర్తలు కుక్కడపు రామకోటయ్య , బాణాల శ్రీను, చారి, బొమ్మ నాగేశ్వరరావు, సంద్ర రోజా , లింగయ్య పాల్గొన్నారు

# నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

**నిడమానూరు, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని అభివృద్ధి కార్యక్రమాలల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి చేతులు మీదుగా పాల్గొనన్నట్లు నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మండలకేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారు.అనంతరం త్రిపురారం మండలంలోని కామారెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి స్కూల్ ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, రైతులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,యువజన నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు



# యశోద హాస్పిటల్ పార్కిన్సన్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

ఇది మెదడుకు సంబంధించిన ఒక ప్రగతి శీల వ్యాధి

ఈ వ్యాధి యువకులకు కూడా సోకుతుంది

అల్జీమర్స్ తర్వాత ఇది నరాల వ్యాధి

న్యూరో సర్జన్ డాక్టర్ ఆలుగోలు రాజేష్





**నల్గొండ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)**

పార్కిన్సన్ వ్యాధి అనేది మెదడుకు సంబంధించిన ప్రగతిశీల వ్యాధి అని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ ఆలుగోలు రాజేష్ అన్నారు. ఆయన శుక్రవారం జిల్లా కేంద్రంలోని మనోరమహోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వ్యాధి ఎక్కువగా నలభై ఏళ్లు పైబడిన వాళ్లకు సోకుతుందని ఈ వ్యాధి సోకితే ఎక్కువగా వణుకుడు సంభవించి ఎలాంటి పని కూడా చేయలేదన్నారు దీని గుర్తించి ముందస్తుగానే చికిత్స చేపిస్తే మంచి ఎక్కువ సంవత్సరాలు బతికే అవకాశం ఉంటుందని దీనిపై అవగాహన లేక త్వరగా మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన మా హాస్పిటల్ లో ప్రత్యేక విభాగం తెలిపిన ఆయన పదేళ్లల్లో వెయ్యి మందికి ఈ చికిత్స చేసినట్లు తెలిపారు. అయితే దీనిపై అవగాహన లేకనే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నట్లు ఆయన తెలిపారు. మానవ శరీరంలో అల్జీమర్స్ తర్వాత అత్యంత ప్రమాదకరమైన నరాల వ్యాధి పార్కిన్సన్ వ్యాధి అన్నారు. కోటి జనాభాలో కనీసం 7,000 మందికి సోకుతున్నట్లు తెలిపిన ఆయన ఇటీవల కాలంలో యువకులు కూడా సోకుతున్నట్లు తెలిపారు. ఇది జన్యు మరియు పరిసర పరస్పర చర్య వల్ల ఏర్పడుతున్న వ్యాధిగా నమ్ముతున్నామన్నారు. ఈ వ్యాధి సోకిన వాళ్ళ శరీరంలో వణుకు లేదంటే శరీరం మందగించడం, కష్టంగా నడవడం, మలబద్ధకం, వాసన కోల్పోవడం వంటి గుర్తించామన్నారు. ఇది ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే మందులతో నయం చేయవచ్చని లేదంటే సర్జన్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే.

నాగారం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద గార్డెన్స్ లో నాగారం మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు-రాధిక దంపతుల కుమార్తె శ్రావ్య-మధుకర్ ల వివాహ వేడుకకు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, రాంరెడ్డి ఈదుల కిరణ్ కుమార్ చిల్లర చంద్రమౌళి తరాల అంజయ్య, వడ్డే పరశురాం, నరసింహారెడ్డి కన్నెబోయిన కుమార్ బండి శ్రీనివాస్ కూరం వెంకన్న డి.మురళి బెల్లి నరేష్ బాలమణి కిష్టయ్య అంజయ్య మహేష్ మంచినీళ్ల మహేందర్ చిరంజీవి వెంకన్న ఎల్లయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి:

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ప్రజల ఆర్థికాభివృద్ధి,సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో రైతువేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 59 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయలేదని, కమీషన్ల కోసం పనిచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలనలో బాగంగా ఎన్నికల హామీలతో పాటు కొత్తగా సన్న బియ్యం పంపిణీ, పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఈ ప్రాంత రైతులకు చిర కాల కోరిక సాగు నీటి కాల్వలకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి మండలంలోని పలు గ్రామాలకు గొలుసుకట్టు చెరువులు నింపామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్నివిధాల ఆదుకుంటుందని, ప్రభుత్వం పై ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు.

పత్తి రైతులు మధ్యదలారీలను ఆశ్రయించి నష్టపోవద్దు పత్తి రైతులు కష్టపడి పండించిన పత్తిని మధ్య దళారీలకు తక్కువదరకు అమ్ముకొని నష్టపోవద్దని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని నాగారం సమీపంలోని శ్రీ వెంకటేశ్వర, శ్రీ సాయి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందించే మద్దతు ధర 8110 రూపాయలు పొంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి పొందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ)వీరారెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ,మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, మార్కెట్ కమిటీ చైర్మెన్ బీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి,పాశం సత్తిరెడ్డి,చిట్టడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్,గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి,బద్దం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ్,పలుసం సతీష్,ఉద్దగిరి భాస్కర్,ఉలిపె మల్లేశం,చిలుగురి సత్తి రెడ్డి,కంకల కిష్టయ్యా తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

## మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి

**నాగార్జునసాగర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం ఆంజనేయ స్వాములకు,అయ్యప్ప స్వాముల కు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,పాల్గొన్నారు,అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు,ఆ తరువాత స్వామి కు పూజలు నిర్వహించి,ఆశీర్వాదం తీసుకొని చిన్ని గురు స్వామి ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ యువజన నాయకులు పగడాల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, రాజగోపాల్ రెడ్డి,మాయకోటి శంకర్,అంజి రెడ్డి,జనార్ధన్,యోహాన్ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.





# మృతుల కుటుంబాలకు పరామర్శ.

**నాగారం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.**

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లు శుక్రవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు.నాగారం మండలం శాంతినగర్ మాజీ సర్పంచ్ షేక్ నాగుల్ మీరా తండ్రి ఖరీం ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే విధంగా నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగదుడ్ల గంగయ్య ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగదుడ్ల హనుమంతు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆయన ను పరామర్శించి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో కల్లట్లపల్లి ఉప్పలయ్య గుండ గాని అంబయ్య చిల్లర చంద్రమౌళి కూర%శీ% వెంకన్న కేశగాని అంజయ్య తరాల ఆంజనేయులు ఈదుల కిరణ్ ఈరేటి అంజి అనంతల సత్తయ్య చిప్పలపల్లి సోమయ్య దేవరకొండ మురళి ఉన్నారు.



# పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలి

గరిడేపల్లి,అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):



పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించేల ప్రోత్సహించాలని కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త బిందు మాధురి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం లో పీ.వీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం,వరంగల్ మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం వారు"యాంటి మైక్రోబియల్ నిరోధకత- పరిష్కారాలు"అనే అంశంపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత బిందు మాధురి మాట్లాడుతూ మరోసారి రైతులకు యాంటి బయాటిక్స్ అతి వినియోగం చేయకుండ పాడి రైతులు పాటించవలసిన సూచనలు చేశారు.పశువులకు మరియు ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని పశువులకు విచక్షణారహితంగా యాంటి బయాటిక్స్ వాడకూడదని తెలిపారు.అనంతరం డా,వంశీకృష్ణ యాంటీబయాటిక్స్ వాడకం మరియు వాటి యొక్క మోతాదు ఎక్కువగా వాడితే కలిగే నష్టాల గురించి రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.అదే విధంగా డాక్టర్ అంబిక పాకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,షేడ్ ని నిరంతరం పరిశుభ్రంగా ఎలా ఉంచుకోవాలి అనే అంశాల పై వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమ%శీ%కి వచ్చిన రైతులకు డా బిందు మధురి సర్టిఫికెట్స్ అందజేశారు.తరువాత రైతుల సమస్యల మీద శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.రైతులు ఈ కార్యక్రమం పై పై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డా,బిందు మాధురి , డా,అరుణజ్యోతి, డా,సాయికిరణ్, డా అంబిక,డా,వంశి,గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# మహా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు

అనంతగిరి ,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)



ఇరిగేషన్, కమాండ్ ఏరియా డెవలప్మెంట్,ఆహార,సివిల్స్ సప్లై శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఈనెల 25,26 హుజూర్ నగర్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మహా జాబ్ మేళాను మండల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి మండల మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు ఓ ప్రకటన ద్వారా కోరారు.చదువు పూర్తి చేసి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా మహా జాబ్ మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించబడనుందన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ వంటి విద్యార్హతలతో ఉన్న నిరుద్యోగులు ఈ మేళాకు హాజరుకావచ్చు.. వయోపరిమితి 18 నుంచి 40 సంవత్సరాలుగా నిర్ణయించారన్నారు. జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థులు క్యూ ఆర్ కోడ్ ద్వారా ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హాజరయ్యే వారు ఐదు సెట్లు రెస్యూమ్‌లను తమతో తీసుకురావాలని సూచించారు. ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగులు తమకు తగిన ఉద్యోగ అవకాశాలను పొందగలరు. యువతి, యువకులు ఈ సదవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నవంబర్19న గిరిజన బంజారాల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవం

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్

నల్లగొండ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)






ఢిల్లీలో నవంబర్ 19న జరిగే గిరిజన బంజారాల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో స్వర్ణోత్సవ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఢిల్లీలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో గిరిజనులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.గిరిజనుల అభివృద్ధికి మొదటి నుంచి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ.. గిరిజన బంజారాల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవం సందర్భంగా స్వర్గీయ ఇందిరా గాంధీకి పుష్ప మాల్యార్పణ, సోనియాగాంధీకి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాని ఇందిరా గాంధీ హయంలో డీఎన్టీలో గిరిజన తెగలను ఎస్టీలో చేర్పించడం జరిగిందనిపేర్కొన్నారు. పార్లమెంట్లో ఆమోదం చేయడం జరిగిందని, దీంతో గిరిజనులకు రిజర్వేషన్లు వర్తించి న్యాయం జరిగిందని పేర్కొన్నారు.గిరిజనుల బంజారాల రిజర్వేషన్ కు 50 సంవత్సరాలు పూర్తి అయినందున ఈ స్వర్ణోత్సవ వేడుకలను ఢిల్లీలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గిరిజనులంతా స్వర్ణోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బధ్యానాయక్, పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి. కుక్కల వెంకన్న

మఠంపల్లి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)

మఠంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు కుక్కల వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 25,26 తారీకులలో పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్ మేళాలో 150 కి పైగా అనేక ప్రైవేటు ప్రభుత్వ అనుబంధ కంపెనీలు పాల్గొంటున్నాయి.18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి నిరుద్యోగ యువతి యువకులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని ఈ యొక్క జాబ్ మేళాకు తప్పక హాజరై భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని కోరారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశ కలపనలో భాగంగా ఎస్ఎస్సిఎల్ డి ఈ ఈ టి సంయుక్త సౌజన్యంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయబడుతుందని దీనికి అర్హతలు టెన్త్,ఇంటర్,డిగ్రీ, ఐటిఐ,డిప్లమా,బిటెక్,ఎంటెక్, ఫార్మసీ,ఎంబీఏ, వంటి విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు పాల్గొని భవిష్యత్తును సురక్షతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# వ్యాపారివేత రామలింగేశ్వర రావు అదృశ్యం

నాగార్జునసాగర్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రామలింగేశ్వర రావు అనే వ్యాపారివేత అదృశ్యమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది,స్థానిక నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన ఆత్మకూరి రామలింగేశ్వర రావు,గురువారం ఉదయం సుమారు తొమ్మిది గంటలకు న్యూ బ్రిడ్జి సమయంలో ఉన్న శివాలయం వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులతో గురువారం శివాలయం వద్దకు వెళ్లి పరిశీలించగా రామలింగేశ్వర రావు ఆచూకీ తెలియకపోవడంతో అతని భార్య లక్ష్మి నాగార్జునసాగర్ స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అని తెలిపారు,ఈ ఫిర్యాదు పై స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,అదేవిధంగా రామలింగేశ్వర రావు ఆచూకీ ఎవరికైనా తెలిస్తే వెంటనే స్థానిక పట్టణ ఎస్ఐ మొబైల్ నెంబర్ 8712670197 కి సంప్రదించవలసి నదిగా తెలిపారు.



# నేడు,రేపు హుజూర్ నగర్ లో జాబ్ మేళా

### -జాబ్ మేళాకు 36,000 మంది రిజిస్ట్రేషన్
### -విశేష స్పందన దృశ్య రెండు రోజులు జాబ్ మేళా
### -రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)**



మెగా జాబ్ మేళాకు వస్తున్న విశేష స్పందన దృష్ట్యా రెండు రోజులు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శు క్రవారం హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు తమ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తయిన సందర్భంగా 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు యువతకు కల్పించడం జరిగిందని, ప్రైవేటులో మారు మూల గ్రామీణ ప్రాంత యువతి, యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద కంపెనీలు హుజూర్నగర్ కు తరలిరానున్నాయని, వాటితో పాటు, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు కూడ ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 36,000 వేల మందికి పైగా నిరుద్యోగులు జాబ్ మేళాలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ,తెలంగాణ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ స్థాయిలో జాబ్ మేళా జరిగి ఉండదని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ఈ ప్రాంతంలో ప్రైవేట్ స్థాయిలో ఉద్యోగం కనిపించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కనీ విని ఎరుగని రీతిలో నిరుద్యోగులు జాబ్ మేళాకు తరలి వస్తున్న దృష్ట్యా రద్దీ పెరగకుండా క్రమబద్ధీకరించడంతో పాటు, ప్రతీ నిరుద్యోగి జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వాలన్న తలంపుతో రెండో రోజు కొనసాగింపుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. అందువల్ల జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులు రెండో రోజు కూడా హాజరు కావచ్చని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొంటున్న 275 పై చిలుకు పరిశ్రమల వివరాలను కేటగిరీ వారిగా విభజించి పూర్తి వివరాలను ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శన ప్రదర్శించడం జరుగుతుందని, జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులకు ముందు రోజు అల్పాహారం, భోజనాది వసతి సౌకర్యాలు, మరుసటి రోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. జాబ్ మేళాకు హాజరవుతున్న నిరుద్యోగులకు ఎక్కడ అసౌకర్యం కలుగ కుండా ఉండేలా వాలంటరీలతో క్రమ బద్ధీకరణ ట్రాఫిక్ నియంత్రణ, స్టాల్స్ వద్ద తోపులాట, ఒత్తిడి జరగకుండా కు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని , జిల్లా యంత్రం కూడ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నరసింహ, డి ఇ ఇ టి అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# హలో శ్రీనివాస్...ఐక్యత చాటుదాం రారండీ


### ఈనెల 26న కరీంనగర్ లో శ్రీనివాస్ పేరు గల వ్యక్తుల ఆత్మీయ సమ్మేళనం

**మిర్యాలగూడ,అక్టోబర్ 24,( ప్రజాజ్యోతి ):**

కరీంనగర్ పట్టణం లో ఈనెల 26 (ఆదివారం) రోజున శ్రీనివాసు అనే పేరు గల వ్యక్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీనివాస్ అనే పేరు గల వారు వేలాదిగా తరలిరావాలని డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకుడు మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్), మెట్రో ఉమ్మడి నల్లగొండ జిల్లా మెట్రో ఉమ్మడి నల్లగొండ బ్యూరో, సీనియర్ జర్నలిస్ట్ రంగా శ్రీనివాస్ లు కోరారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఊట్కూరి ఆధ్వర్యంలో కరీంనగర్లోని శాతవాహనయూనివర్సిటీ మల్కాపూర్ రోడ్డు పివిఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించే శ్రీనివాస్ అనే ఒకే పేరు గల వ్యక్తుల మహాకలయిక ను భారీ స్థాయిలో ప్రపంచ రికార్డును సృష్టించాలనే సంకల్పంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచస్థాయి గ్రూప్ హలో శ్రీనివాస్ అనేది విశిష్టమైన ఐక్యతకు ప్రతీక అని వేలాది మంది శ్రీనివాస్ లతో జరగనున్న సమావేశం ద్వారా మన సామాజిక, సంస్కృతిక ఐక్యతకు గ్లోబల్ గుర్తింపు దక్కించుకుంటామని వారు పేర్కొన్నారు. హలో శ్రీనివాస్ చలో



కరీంనగర్ పేరిట భారీ మహాసభ జరగనుందని, శ్రీనివాస నామ మహిమను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం వేలాది మందితో జరగనుందని వారు అన్నారు. శ్రీనివాసుల ఏకతా సామాజిక సేవా ప్రతిజ్ఞ రక్తదాన శిబిరాలు సంస్కృతి కార్యక్రమాలు శ్రీనివాస నామధేయం అనే భావనను ప్రతిబింబించే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారని వారు తెలిపారు. శ్రీనివాసులు కలిసినప్పుడు ఆధ్యాత్మిక శక్తి సామాజిక సేవ ఉత్సాహం మన తెలుగు సంస్కృతికి గౌరవం ఒకే వేదికపై ప్రతిపలిస్తుందన్నారు. శ్రీనివాస్ సుల కలయిక అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈనెల 26న కరీంనగర్ లో జరిగే కార్యక్రమానికి ప్రతి శ్రీనివాస్ పేరు గల వ్యక్తి తప్పనిసరిగా హాజరై ఈ చారిత్రక రికార్డు సృష్టిలో భాగస్వామి కావాలని వారు కోరారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

వలిగొండ మండల పరిధిలోని



మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ నాగస్వామి అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులకు ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత సహకారంతో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేచారు. కార్యక్రమంలో మొగిలిపాక మాజీ ఎంపిటిసి రమేష్,ఉక్కుర్తి బిక్షపతి, మచ్చ స్వామి, మచ్చ రమేష్, మచ్చ బిక్షపతి, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు హానికరమైన ప్రభావాల ప్రాముఖ్యతపై అవగాహన

### నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ భవాని సాగర్ వెల్లడి

**నాంపల్లి, అక్టోబర్ ,24(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీలకు పొగాకు హానికరమైన ప్రభావాల ప్రాముఖ్యత గురించి నాంపల్లి



మండల వైద్యాధికారి డాక్టర్ భవాని సాగర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వసతి గృహం సందర్శించి, వంట గది, తరగతి గదులు తనిఖీలు చేశారు. పిల్లల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పొగాకు ,డ్రగ్స్ వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో ప్రతి ఏడాది పొగాకు వాడకంతో నాలుగు లక్షల ఎనబై వేల మంది మృతి చెందుతున్నట్లు తెలిపారు. టిఓఎఫ్బిఐ అమలు, పొగకు రహిత యువత ప్రచారం, ఎన్టిసిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.పిల్లల తల్లిదండ్రులకు,ఇరుగుపొరుగు వారికి పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేయాలని విద్యార్థినీలకు సూచించారు. పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యను పట్టుదలతో అభ్యసించి, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించా లని విద్యార్థులకు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### పోచంపల్లి 47 కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 47 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఈ ప్రాంత రైతులకు చిరకాల కోరిక సాగు నీటి కాల్వలకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్నివిధాల ఆదుకుంటుందని, ప్రభుత్వం పై ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఆర్.భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్





రెడ్డి, కుక్క కుమార్, కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నల్గొండ నుంచి నాగార్జునసాగర్ కు ఎలక్ట్రికల్ బస్సులు

### సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు





**నాగార్జునసాగర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి**

ప్రపంచ పర్యట కేంద్రమైన నాగార్జునసాగర్ కు నల్గొండ జిల్లా కేంద్రం నుండి ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు,శుక్రవారం ఎలక్ట్రికల్ బస్సులు నల్గొండ నుండి మాచర్ల వరకు ఎక్సెస్ బస్సులు నడిపారు ఈ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి స్కీం వర్తిస్తుంది మొదటి రోజున ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లపై రావడంతోటి ప్రయాణికులు ఎంతో ఆనందంగా బస్సులలో ప్రయాణించారని నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కంట్రోలర్ నాగిరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రం నుండి ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ మీదుగా మాచర్ల కు ఎలక్ట్రికల్ బస్సు నడుపుతునమన్నారు ఈ బస్సులు చూడటానికి ఎంతోఆకర్షణయంగా ఉండడం తోటి ప్రయాణికులు ఎక్కువమంది ఈ బస్సులలోనే ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు.అలాగే నల్గొండ జిల్లా నుంచి ఎలక్ట్రికల్ ఎక్స్ప్రెస్ బస్సులు నడుపుతుండడంతో పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు,

# పిన్ని కూతురిని గర్భవతిని చేసిన అన్న

### నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు


### ఇరవై ఒక్క ఏండ్ల జైలు శిక్ష, ఇరవై ఐదు వేల జరిమానా

### బాధితురాలికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు

### పోక్సో, ఫాస్ట్ కోర్టు జడ్జి ఎన్ రోజారమణి

**నల్గొండ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)**

తల్లిదండ్రులు చనిపోయారని తలదాచుకోవడానికి పెద్దమ్మ ఇంటికొచ్చిన బాలికను, ఆమె కొడుకు వావివరసలు మరిచి లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేశాడు. ఈ ఘటన జూన్ 09, 2021న చోటుచేసుకోగా, కోర్టు వాయిదాలపై కేసు నడుస్తూ, శుక్రవారం ఫైనల్ కు వచ్చింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన ఎస్సీ, ఎస్టీ నల్లగొండ కోర్టు, రెండవ అదనపు, పోక్సో, ఫాస్ట్ కోర్టు జడ్జి ఎన్ రోజారమణి సంచలన తీర్పువెల్లడించారు.కేసు వివరాలు ఇలా ఉన్నయి కట్టంగూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు చనిపోయారు. ఆమె తండ్రి నల్గొండ మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోవడంతో, ఆ ఉద్యోగం ఆయన తమ్ముడు నూనె మల్లయ్యకు ఇచ్చి, ఆ బాలికను సాకేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. వారు చదువు మాన్పించి, కూలిపనులకు పంపుతున్నారు. దీంతో బాలిక నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్టగూడలో నివసించే ఆమె పెద్దమ్మ ఇంటికి వచ్చింది.ఆమె మున్సిపాలిటీలో స్వీపర్ గా పనిచేస్తూ తెల్లవారుజామున 4 గంటలకే విధులకు వెళ్లేది. ఆ సమయంలో చింతపల్లి నాగేష్, బాలికను వేధిస్తూ లైంగిక దాడికి పాల్పడేవాడు. ఓ పది రోజుల తర్వాత నార్కెట్ పల్లి మండలం భాజాకుంటలో ఉండే తన మేనత్త ఇంటికి వెళ్లగా, బాలిక గర్భం దాల్చినట్లు తేలింది. తన పెద్దమ్మ కొడుకు తనపై ఎన్నిసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని, ఎవరికైన చెబితే ఇంతకు ముందే తాను ఓ వ్యక్తిని హత్య చేశానని, తనను కూడా చంపుతానని బెదిరించాడని మేనత్తకు వివరించింది. దీంతో వెంటనే ఆమె నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఆర్ డబ్ల్యూ ఆఫ్ పోక్సో చట్టం-2012 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కేసు వాయిదాలపై నడుస్తూ అక్టోబర్ 24 శుక్రవారం ఫైనల్ కు వచ్చింది. ప్రస్తుత వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టులో సాక్షాదారాలు ప్రవేశపెట్టారు.పూర్వాపరాలను పరిశీలించి, చింతపల్లి నాగేష్ ను






దోషిగా నిర్ధారిస్తూ, ఇరవై ఒక్క ఏండ్ల కఠిన కారాగార శిక్ష, రూ.ఇరవై ఐదు వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.ఐదు వేల జరిమానా విధించబడుతుందని ఆదేశించారు. కాగా, బాధిత బాలికకు రూ.ముప్పై వేలు, ప్రభుత్వం నుంచి రూ.పది లక్షల నష్టపరిహారం అందించాలని జడ్జి తీర్పు చెప్పారు. దోషికి శిక్ష పడేలా చేసిన పీపీ వేముల రంజిత్ కుమార్, దర్యాప్తు అధికారి ఎన్.సురేష్, అప్పటి వన్ టౌన్ సీఐ వి.బాలగోపాల్, ప్రస్తుత డీఎస్పీ కె.శివరామ్ రెడ్డి, ప్రస్తుత సీఐ రాజశేఖర్ రెడ్డి, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం. కల్పన, అనుసంధాన అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. కాగా, కేసును దర్యాప్తు చేసి, సాక్షాదారాలు సేకరించిన పోలీస్ సిబ్బందిని వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సన్మానించి అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో చేనేతలకు మేలు

### - పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు

**భూదాన్ పోచంపల్లి, అక్టోబరు 24 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు అన్నారు. భూదానోపోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎస్ఎల్బీసీ (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ)తో రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయంలో భేటీ కానున్నదని అన్నారు. కమిటీలో తీర్మాణం చేసిన తర్వాత పథకాల అమలు ప్రారంభించనున్నారని అన్నారు. రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేష్ తోపాటు నాయకులు తడక రమేష్ భారత లవకుమార్ కలిసి సమస్యలను అధికారులకు విన్నవించామని తెలిపారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం నాయకులు కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో చేనేతలకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమం

## విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు





**నల్గొండ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్త దానం కార్యక్రమం నిర్వహించచడం జరిగింది. ఈ రక్త దాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి ప్రారంభించి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 150 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ యువత ఎక్కువగా రక్త దానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని ఆదుకొని ప్రాణ దాతలు కావాలి అన్నారు. పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయుటకు కూడా ముందు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపునా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు. అదే విధంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ పోటీల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించబడతాయి. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 30వ తేదీ లోపు సమర్పించాలి. ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. అలాగే జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలోబహుమతులు సాధించాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్ టూటౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,ఆర్.ఐలు సంతోష్,శ్రీను,హరిబాబు, ఆర్.యస్.ఐలు కళ్యాణ్,రాజీవ్, సాయిరాం, సంతోష్,అశోక్, శ్రావణి సిబ్బంది మరియు యువత పాల్గొన్నారు.

# సాగర్ సిమెంట్ వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం




**మఠంపల్లి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండలంలోని సాగర్ సిమెంట్ ఆధ్వర్యంలో సాగర్ సిమెంట్ వ్యవస్థాపకులు సమ్మిడి వీరారెడ్డి స్మారకర్థం రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది. కర్మాగారానికి చెందిన ఉద్యోగస్తులు, కార్మికులు ఎంతో ఉత్సాహంగా,సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కర్మాగారం వారు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నయం ప్రపంచంలో ఇంతవరకు ఎక్కడా కనుగొనబడలేదని,రక్తదానం ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి,అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడగలమన్నారు. కర్మాగారానికి చెందిన 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని,వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు...

## బరిలో 58 మంది అభ్యర్థులు

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్

## 58 మంది పోటీ పడుతున్నట్లు తెలిపిన రిటర్నింగ్ అధికారి

## నామినేషన్లు ఉపసంహరించుకున్న 23 మంది

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు కలిపి మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా, 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంతమంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే మొదటిసారి. గతంలో 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది, 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది పోటీ చేశారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతో పాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలో ఉన్నారు.

# కర్నూలు జిల్లాలో పెను విషాదం..

## ప్రైవేట్ బస్సు దగ్ధం.. 20 మందికి పైగా మృతి!

## కర్నూలు జిల్లాలో ప్రైవేట్ బస్సులో అగ్నిప్రమాదం

## హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా ఘటన

## స్కూటర్‌ను ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు

## ప్రమాదంలో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవదహనం

## అత్యవసర ద్వారం పగలగొట్టి బయటపడిన 12 మంది

**హైదరాబాద్,**

కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు అగ్నికి ఆహుతై, బూడిదైపోయింది. ఈ ఘోర దుర్ఘటనలో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమైనట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు 41 మంది వరకు ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలు దేరింది. కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో కల్లూరు మం డలం చిన్నటేకూరు వద్దకు రాగానే, వేగంగా వెళ్తున్న బస్సు అదుపు తప్పి ఓ స్కూటర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో బస్సు ముందు భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రయాణికుల్లో చాలా మంది గాఢ నిద్రలో ఉండటంతో ఏం జరుగుతుందో గ్రహించేలోపే మంటలు బస్సును పూర్తిగా చుట్టుముట్టాయి. క్షణాల్లోనే అగ్నికీలలు ఎగిసిపడి బస్సు మొత్తం వ్యాపించాయి. కొందరు ప్రయాణికులు అప్రమత్తమై, అత్యవసర ద్వారాన్ని పగలగొట్టుకుని బయటపడ్డారు. ఈ ఘటనలో మొత్తం 12 మంది ప్రాణాలతో బయటపడగా, వారికి కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు పూర్తిగా దగ్ధం కావడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది.